TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 33 25- 4 - 2024 గురువారం పేజీలు : 6 వెల.4/-

బస్తీమే సవాల్



# సవాల్‌కు నేను రెడీ



## సీఎంగా రాజీనామా చేస్తారా?

- ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తారా
- అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- స్పష్టం చేసిన తన్నీరు హరీశ్‌రావు
- పదవి కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యం
- సీఎం రేవంత్ సవాల్‌ని స్వీకరిస్తున్నట్టు వెల్లడి
- గతంలో సన్యాసం తీసుకుంటానని రేవంత్ తోకముడిచారు
- గ్యారెంటీల అమలు ఏమైందని నిలదీత

ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే మీరు సీఎం పదవికి రాజీనామా చేస్తారా..?' అని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. సంగారెడ్డిలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్.. 'సీఎం సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా. అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది' అన్నారు. 'ఎల్లుండి అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపం దగ్గరికి నేను వస్తా. ఆగస్టు 15 లోపు మీరు ఇచ్చిన అన్ని గ్యారెంటీలు అమలు చేస్తానని ప్రమాణం చెయ్యి. ఆగస్టు 15 లోపు పూర్తిగా రుణమాఫీ చెయ్యాలి. ఒకవేళ రుణమాఫీ చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేయను. రుణమాఫీ చెయ్యక పోతే సీఎం పదవికి రాజీనామా చేస్తారా?' అని సీఎంను ప్రశ్నించారు.

### పదవి కంటే ప్రజల సంక్షేమమే ముఖ్యం

'నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యం. గతంలో కొడంగల్ లో ఓడిపోతే సన్యాసం తీసుకుంటానని చెప్పి తోక ముడిచి మాట తప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. ఆరు గ్యారెంటీలను డిసెంబర్ 9 కల్లా అమలు చేస్తామని చెప్పి మాట తప్పింది కాంగ్రెస్ పార్టీ. ఇచ్చిన మాట తప్పడం, పూటకో పార్టీ మారడం మీ నైజం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తే పార్టీ రద్దు చేసుకుంటరా అని తొండి మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియాగాంధీ లేఖ రాశారు.

### మీ గ్యారెంటీల అమలు ఏదీ?

120 రోజులు దాటినా మీ గ్యారెంటీలు ఏమయ్యాయి..?' అని హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 'మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2,500 ఎందుకు ఇవ్వలేదు..? రైతులకు ఎకరానికి రైతు బంధు రూ.15,000 సహాయం ఎందుకు ఇవ్వలేదు..? ధాన్యానికి రూ.500 బోనస్ ఏది..? నిరుద్యోగులకు భృతి ఏదీ..? బీఆర్ఎస్ పార్టీ అంటే భయం ఎందుకు..? రేవంత్ రెడ్డి మాట్లాడితే ఆరు గ్యారంటీలలో 5 హామీలు అమలు చేశానని అంటున్నడు. కానీ ఏ హామీలను అమల చేయలేదు. మాయమాటలతో అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. చేయకపోయినా హామీలను అమలు చేసినట్టు చెప్పి ప్రజలను

బురుడి కొట్టిస్తున్నరు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆపద మొక్కులను నమ్మడం లేదు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు' అని హరీష్ రావు అన్నారు.

---

## బీఆర్ఎస్ 8 సీట్లు గెలిస్తే
# రాజీనామా చేస్తా



- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అర్భకులు కాదు.. అర్జునులు
- టచ్‌లో ఉన్న ఎమ్మెల్యేల పేర్లు చెప్పాలని సవాల్
- తాము 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నామంటూ ధీమా
- కేసీఆర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఫైర్

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 8 నుంచి 12 ఎంపీ సీట్లు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. అదే జరిగితే.. తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. తన సవాల్‌కు బీఆర్ఎస్ నేతలు స్పందించాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అర్భకులు కాదని, అర్జునులు అని కోమటిరెడ్డి అన్నారు. తమ ఎమ్మెల్యేలు 25మంది బీఆర్ఎస్‌కు టచ్ లో ఉన్నారన్న వ్యాఖ్యలపై సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రలోభాలకు లొంగేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంత అర్భకులు కాదన్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం తమతో సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు. దమ్ముంటే వారితో టచ్లో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లు బయటపెట్టాలని సవాల్ చేశారు.

---

## దేవుడితో రాజకీయాలు
# చేసేది వాళ్లే



- అభ్యర్థిని ప్రకటించుకోలేని స్థితిలో కాంగ్రెస్
- చేసిందే చెప్పే మహానాయకుడు ప్రధాని మోదీ
- మరోసారి ఎంపీగా గెలిపించండి: బండి సంజయ్

చొప్పదండి: దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు నన్ను కించపర్చేలా మాట్లాడుతున్నారని కరీంనగర్ ఎంపీ, బీజేపీ లోక్‌సభ అభ్యర్థి బండి సంజయ్ మండిపడ్డారు. బుధవారం కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఇతర పార్టీల నాయకులు బీజేపీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నాడని.. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు, యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు, వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు, వాళ్లు మాట్లాడితే కరెక్ట్.. నేను మాట్లాడితే తప్పంటున్నారన్నారు. ఇదేం న్యాయం నేను వాళ్లలా దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదని మండిపడ్డారు.

### దేశం కోసం పోరాడుతున్నాం..

దేశం కోసం, ధర్మ రక్షణ కోసం తాము పోరాడుతున్నామని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ కరీంనగర్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోదని, అలాంటి నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుందన్నారు. ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్‌ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడని, ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తున్నారని, రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ అయినప్పటికీ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేక పోతుండడం సిగ్గుచేటన్నారు. కానీ, చేసింది చెప్పే మహా నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని.. తనను మరోసారి భారీ విజయంతో గెలిపించాలని ప్రజలకు బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

---

# వైసీపీ తొత్తులుగా పోలీసులు

- పార్టీ కండువాలు ఇప్పుడైనా తీసేయండి..
- ఎన్నికల నియమావళికి అనుగుణంగా డ్యూటీ చేయాలి
- పోలీసులకు బోండా ఉమా హితవు



విజయవాడ పోలీస్ కమిషనర్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడాన్ని టీడీపీ నేత బోండా ఉమా స్వాగతించారు. వైసీపీ కండువా కప్పుకుని పనిచేస్తున్న పోలీసులకు ఇదొక హెచ్చరికగా భావించాలన్నారు. ఇది చూసిన తర్వాతైనా పోలీసు అధికారులు మారాలని, మెడలో వేసుకున్న వైసీపీ కండువాలు తొలగించి విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. సజ్జల చెప్పారని తమపై తప్పుడు కేసులు పెడతామంటే కుదరదని పోలీసులను హెచ్చరించారు. ఈమేరకు బుధవారం విజయవాడలో బోండా ఉమా మీడియాతో మాట్లాడారు.

### ఎన్నికల నియమావళికి అనుగుణంగా..

రాష్ట్రంలో అధికార పార్టీ వైసీపీకి కొమ్ముకాస్తూ డ్యూటీ చేసే పోలీసులు ఇప్పుడైనా మారాలని ఆయన చెప్పారు. ప్రస్తుతం తాము వైసీపీ పరిధిలో కాకుండా ఎన్నికల సంఘం పరిధిలో పనిచేస్తున్న విషయం గుర్తించాలని పోలీసులకు సూచించారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. విజయవాడ సెంట్రల్ లో ఏసీపీ, సీఐలు వెలంపల్లి ఆదేశాలకు అనుగుణంగా డ్యూటీ చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. వారిపైనా చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు బోండా ఉమా తెలిపారు. సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డిని వెంటనే విధుల నుంచి తప్పించాలని ఈసీని కోరనున్నట్లు వివరించారు. అదేవిధంగా మే 1 న లబ్దిదారులకు వారి ఇంటి వద్దే పించన్ అందించేందుకు ఏర్పాట్లు చేయాలని బోండా ఉమా డిమాండ్ చేశారు.



## నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన రమేష్ ముదిరాజ్

గజ్వేల్,వర్గల్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలో వట్టిపల్లి సుజాత కీ.శే.సురేష్ కుమార్తె నవ్య( దివ్య) వివాహానికి బుధవారం పూస్తే మట్టెలు అందజేసిన మాజీ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సేవ చేయడం లో తృప్తి ఉంటుందని,ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తే మెట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్



గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఆడపడుచు తలారి సత్తమ్మ మల్లయ్యల కూతురు సౌందర్య వివాహానికి మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(ఎంపీపీ )పాండు గౌడ్ పుస్తె మెట్టెలు అందించి మరోసారి ఉదారత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము సంపాదించిన రూపాయి కష్టార్జితం నుండి కన్న ఊరికి సాయంగా ఆపతి సంపదలో ఊరికి నావంతు నేను కూడా భాగస్వామ్యం కావడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు.వారి సేవాగుణం చూసి అక్కడ ఉన్న బంధువులు ఈ ఊర్లో మంచి సంస్కృతి ఉందని ప్రత్యక్ష్యంగా అభినందనలు తెలిపారు.వారితో పాటుగా మాజీ యూత్ మండల అధ్యక్షులు కర్ణాకర్,చెక్కలి రాములు,తాజా మాజీ వార్డు సభ్యులు గణేష్,చాకలి నర్సింలు,కృష్ణ,రమేష్ లతో కలసి అందించారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

-బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్





గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన తలరీ సత్తమ్మ మల్లేశం కూతురు సౌందర్య (వర్ష) వివాహానికి 5,000 రూపాయలు మరియు అదే గ్రామానికి చెందిన బొమ్మ నాగమణి కొమురయ్య దంపతుల కూతురు హారిక వివాహానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న సిద్ధిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మర్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను సంపాదించిన దానిలో కొంత పేదలకు సహాయం చేయడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. అన్నివేళలా పేదవారికి అండగా ఉంటానని వారి కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటానని తెలియజేశారు.వారితో పాటు చెక్కల నర్సింలు,చాకలి ఇంద్రయ్య,రమేష్,యాదగిరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లి ఎస్ఐగా భూమేష్

మనసాక్షి గొంతుక/ప్రతినిధి దండేపల్లి,

మంచిర్యాల జిల్లా దండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు గా ఎల్.భూమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే ఇక్కడికి బదిలీ పై వచ్చిన స్వరూప్ రాజ్ సిక్ లీవ్ పెట్టడంతో రామగుండం విఆర్ లో ఉన్న భూమేష్ ను దండేపల్లి కి బదిలిచేశారు.




# మానవత్వం చాటుకున్న నాగపురి కిరణ్



నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత.



అనంతరం ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ ఫాజిల్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు బార్య కొద్ది నెలల క్రితమే అనారోగ్యంతో మృతి చెందగా ఫాజిల్ కు ముగ్గురు కూతురులు వారిలో పెద్ద కూతురు సమీర (18) కు గత కొంత కాలంగా కడుపులో కంతి ఏర్పడటంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో తిప్పిన ప్రయోజనం లేదు ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స చేపించే స్థోమత ఆ కుటుంబానికి లేక దాతల కోసం ఎదురు చూస్తున్న సమయం లో జనగామ నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెల్లగా వెంటనే స్పందించిన ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి అక్షరాల 10,000 ( పది వేల ) రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు,

### అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ను పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవరకొండ మహేష్ గత కొద్దిరోజుల క్రితం బైక్ పై నుండి కింద పడడంతో కాలు విరగడం జరడగంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు
ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాత్మాచారి,ఎంపీటీసి పుష్ప బాలకిషన్ గౌడ్,అలువాల రాధ ఎల్లయ్య,నాయకులు జిల్లా బుచ్చయ్య,ఎండి యూసూఫ్, తమ్మడి మహేందర్,చెరుకూరి శ్రీనివాస్,అలువాల రమేష్,రాగిరు సత్తయ్య,ఆవధూత శ్రీనివాస్,సందేల రాము,సుధాకర్,సిద్దులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,పోచంపల్లి నాగరాజు,అఖిల్ మాల,ప్రశాంత్,రాజు,భాను,తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న అవకాశం ఇవ్వండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం రోజున బచ్చన్నపేట మండలం పోచన్నపేట బచ్చన్నపేట గోపాల్ నగర్ కొడ్వ టూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, అధ్యక్షత వహించగా జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్మికులు పేదలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న నాకు ఈ భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సుత్తి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా పార్లమెంటులో కొట్లాడి నిధులు తీసుకోవచ్చు అభివృద్ధి చేస్తానని అన్నారు. బచ్చన్నపేట ప్రాంతం అభివృద్ధికి ఆమన దూరంలో ఉండి ఆర్థికంగా భౌగోళికంగా వెనుకబడిన ప్రాంతం అన్నారు. ఈ ప్రాంతంలో అదృష్టం వల్ల అనావృష్టి వల్ల వడగండ్లవర్షాల వల్ల నిరంతరం రైతుల పంటలు నష్టపోతుంటారని వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరు కూడా ప్రజా సమస్యల పైన అవగాహన ఉన్న వ్యక్తులు కాదన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్ల బచ్చన్నపేట ప్రాంతానికి సాగునీరు నేటికీ అందక భూగర్భ జలాలు అడుగంటిపోయి వేలాది ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. జనగామ ప్రాంతానికి పరిశ్రమలు లేక నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోయి ఉపాధి మార్గాలు లేక నిరుద్యోగులు రోజువారిగా రైలు మార్గం ద్వారా వేలాదిమంది నిరుద్యోగులు హైదరాబాదు లాంటి పెద్ద పట్టణాలకు వెళ్లి కూలి పని చేసుకొని రాత్రి మళ్ళీ తిరిగి ఇంటికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. సిపిఎం కు అవకాశం ఇస్తే జనగామ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక రైతుల బ్రతుకులు అమ్మబోతే అరివి కొనబోతే కొరివిఅన్న చందంగా ఉందన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ గత 15 రోజులుగా గేటుకు తాళం వేసి మూతపడటం వల్ల రైతుల పంటలు అమ్ముకోలేక అనేక ఇబ్బందులు పడుతుంటే సిపిఎం పార్టీగా పెద్ద ఎత్తున ఆందోళన చేసి రైతుల పంటలు కొనే వరకు పోరాటం చేసి మద్దతు ధర కల్పించి రైతుల పంటలు ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా



పోరాటం చేసి విజయం సాధించింది సిపిఎం పార్టీ అన్నారు. వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీల దోపిడీని అరికట్టడంలో పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను ఇప్పించడంలో వారికి పట్టాలి ఇప్పించడంలో కీలకపాత్ర పోషించింది సిపిఎం పార్టీ అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో సిపిఎం పోరాటాల ఫలితంగా ఇళ్ల స్థలాలు భూములు సాధించి పెట్టారని నేడు వాటి ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. జనగామ ప్రాంత ప్రజలకు ఎర్రజెండా పరిపాలన సుపరిచితమైఅని గతంలో సిపిఎం ఆదరించి గెలిపించిన చరిత్ర జనగామ ప్రాంత ప్రజలకు ఉందని వారు గుర్తు చేశారు. సిపిఎం నిజాయితీగా నికరంగా అవినీతికి తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యల పరిష్కారమే ఎజెండాగా తీసుకొని పోరాడుతుందన్నారు. కావున ఎన్నికలలో భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థిగా ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నారని అందుకు జనగామ ప్రాంత ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించి జహంగీర్ ను ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇవి అహల్య, సాంబరాజు, యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ ,జోగు ప్రకాష్, నాయకులు బొట్ల శేఖర్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు యాటాల సోమన్న, మండల కమిటీ సభ్యులు మినలాపురం ఎల్లయ్య ,రవీందర్ రెడ్డి, రామగల్ల అశోక్ ,అన్న బోయిన శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బలరాములు, అన్న బోయిన రాజు, పర్వతం నర్సింలు, జనార్ధన్, సుధాకర్, ఇంజ ఎల్లయ్య ,కంత్రి ఐలయ్య, మనోహర్ ,పందిళ్ళ కళ్యాణి, బాల్నే వెంకట్ ,మల్లయ్య ,శోభ పద్మ, లక్ష్మి కుమార్, నర్సయ్య,స్వప్న,గీత,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పెద్దన్న కోడూరు శివకుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం ,

మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్,కొన్నే గ్రామానికి చెందిన బింగి ఇందిరా సదానందం కూతురు వివాహానికి ,మరియు పసుల ఐలయ్య నరసవ్వ కూతుర్ల వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సాయం అందించాడు, మరియు అదే గ్రామానికి చెందిన మల్గా యాదయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను ఆర్థిక సాయం అందించిన కోడూరులి శివకుమార్,గౌడ్ పేదింటి పెళ్లికి పెద్దన్న లాగా ప్రతి ఆపదలో నేనున్నానంటున్న శివకుమార్ గౌడ్ ను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమాలలో వేముల లక్ష్మణ్ గౌడ్, తేలు శ్రీనివాస్ ,భద్రయ్య, శ్రీకాంత్, అభినయ్ ,చల్లకిషన్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, గుత్తి సంపత్, గుత్తి సిద్ధిరాములు, పసుల కేశవులు ఓరుగంటి ఐలయ్య, పారుపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో లైన్స్ క్లబ్

### బాడీ డిఫ్రిజర్ అందజేత




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని చల్లా శ్రీనివాస్ రెడ్డి పాస్ట్ జోనల్ చైర్మన్ లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట బాడీ డి ఫ్రీజర్ పడమటికేశ్వాపూర్ గ్రామానికి అందజేశారు. ఇట్టి ఫ్రీజర్ ఇటువైపు ఉన్న గ్రామాలు పడమటి కేశ్వాపూర్ , నాగిరెడ్డిపల్లి లింగంపల్లి, మన్సాన్ పల్లి, సాల్వాపూర్ కొన్నే, డబ్బగుంట పల్లి గ్రామస్తులకు ఉపయోగపడుతుంది. ఇట్టి ఫ్రీజర్ పడమటి కేశ్వాపూర్, గ్రామ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఉంటుంది. అవసరమైన వారు బాబు 9010907059, కనకయ్య 93475 62858 సచివాలయం సిబ్బంది నీ సంప్రదించగలరు. లయన్స్ క్లబ్ వారు తెలిపారు.

# హత్య చేసిన ఇద్దరు నిందితుల అరెస్టు




**గజ్వేల్,జగదేవపూర్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక**

కేసు యొక్క వివరాలు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్రెడ్డి తెలియపరుస్తూ ఏప్రిల్ 21 సాయంత్రం 5:30 గంటలకు స్థానిక రామ్ రెడ్డి చికెన్ షాప్ లో పనిచేసే పశ్చిమబెంగాల్ రాష్ట్రాని కి చెందిన వర్కర్లు కుర్బాన్ అలీ మొల్ల,రూబల్ (ఇద్దరు మేజర్లు) చికెన్ షాప్ కౌంటర్ లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో యజమాని అయిన బుచ్చిరెడ్డి మహిపాల్ రెడ్డి ని షాప్ వెనుక గదిలోకి పిచిలి గొంతు పిసికి హత్య చేసి కౌంటర్ లోని డబ్బుని తీసికొని పారిపోయినారు. ఇట్టి హత్య పైన మృతుని సోదరుడు బుచ్చిరెడ్డి శ్రీపాల్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తును గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.మహేందర్ రెడ్డి కి అప్పగించారు.అదే రోజు నిందితులు ఆటో లో ప్రజ్ఞాపూర్ కి వెళ్లి అక్కడ నుండి ఆర్టిసి బస్సు లో సికింద్రాబాద్ కు చేరుకొని అక్కడ హౌరా వెళ్ళు ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఎక్కి పారిపోతుండగా,సిపి సిద్ధిపేట ఆదేశానుసారం జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మరియు సిబ్బంది ఒక టీమ్ గా ఏర్పడి అధునాతన సంకేతికను ఉపయోగించి ట్రైన్ లో పారిపోతున్న నిందితులను గుర్తించి రైల్వే పోలీసులకు సిసి పుటేజి లోని నిందితుల ఫోటోలను పంపగా,వారు నిందితులను మంగళవారం ఉదయం 10:30 గంటలకు విశాఖపట్టణం (వైజాగ్) రైల్వే స్టేషన్ లో పట్టుకున్నారు. విశాఖపట్టణం రైల్వే పోలీసులు నిందుతులను జగదేవపూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,సిబ్బంది నాగరాజు,రాకేశ్,సురేష్, పర్శరాముల కు అప్పగించినారు.మంగళవారం రాత్రి 10:00 గంటలకు దర్యాప్తు అధికారి అయిన గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.మహేందర్ రెడ్డి ముందు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ నిందితులను హాజరు పరచగా,నిందితులు పని సరిగ్గా చేయనందున మహిపాల్ రెడ్డి మందలించగా దానిని మనస్సులో పెట్టుకుని మరియు కౌంటర్ లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో మహిపాల్ రెడ్డి ని హత్య చేసినట్టు విచారణలో ఒప్పుకున్నారు. అదేవిధంగా వారి వద్ద నుండి సెల్ ఫోన్లను,నగదును సీజ్ చేయడం జరిగింది.విచారణ అనంతరం తేది ఏప్రిల్ 24 న నిందితులు కుర్బాన్ అలీ మొల్ల,రూబల్,లను రిమాండ్ కు పంపడం జరిగింది.ఈ సందర్భంగా కేసు చేదించడంలో కీలకపాత్ర వహించిన జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ఇన్స్పెక్టర్ పి.మహేందర్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది ని గజ్వేల్ ఏసిపి ఎ.పురషోత్తం రెడ్డి అభినందించడం జరిగిందని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా అన్యువల్ డే సెలబ్రేషన్స్

**– విద్యకు తొలి మెట్టు అంగన్వాడి కేంద్రాలు**

**– ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ వెల్లడి.**

**మన సాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:-**

చిన్నారులకు విద్యను అందించే తొలిమెట్టు అంగన్వాడి సెంటర్ల నుండే మొదలవుతుందని, అలాంటి అంగన్వాడి సెంటర్లను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల అంగన్వాడి కేంద్రంలోని అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ హాజరై తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటల ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు విద్యను అందించటం జరుగుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో కూడా ప్రీ స్కూల్ పిల్లల యొక్క సిలబస్ బుక్స్ డిపార్ట్మెంట్ వారు అందించడం జరిగిందని 3o పిల్లలకు ఎల్కేజీ బుక్స్ మరియు 4o పిల్లలకు యూకేజీ బుక్స్ పంపిణీ చేశారు. గ్రాడ్యుకేషన్ పత్రాలను కూడా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఆరో యేటలో పిల్లలను అంగన్వాడీ టీచర్లు ప్రాథమిక పాఠశాలలో విధిగా జాయిన్ చేయాలని చెప్పారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని వీడి ప్రాథమిక పాఠశాలలో చేరే పిల్లలకు వీడ్కోలు కార్యక్రమం చేపట్టారు. బాలింతలకు పోషక విలువలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉమా, సుజాత చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు..



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి ఉప్పల్**

ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,షామిర్ పేట లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మల్కాజిగిరి రిటర్నింగ్ ఆఫీసర్ కలెక్టర్ గౌతమ్ పోట్రూ గారికి, నామినేషన్ పత్రాలు అందజేసిన మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఈ నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమానికి హాజరైన వారి సతీమణి రాగిడి రజిని లక్ష్మారెడ్డి , మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి వివేకానంద్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

# నవవధువుకు ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి



**గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన తలారి సత్తమ్మ మల్లయ్య కూతురు సౌందర్య వివాహానికి హాజరైన తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి నవ వధూవరులను ఆశీర్వదించి వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలో ఓటు వేయం



**మన సాక్షి గొంతుక ఏప్రిల్ 24(చెన్నూర్)**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలోని రాజారాం గ్రామస్తులు తమ సమస్యలను తీర్చే వరకు పార్లమెంట్ ఎన్నికలో ఏ పార్టీ కి ఓటు వేయం అని తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రభుత్వలు మారిన వారి తలరాతలు మాత్రం మారడంలేదని వాపోతున్నారు.తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీర్చేవరకు వెనకడుగు వేయబొమని ఇకనైనా పాలకులు, అధికార యంత్రంగం స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**– లయన్ సుగుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్**



**మన సాక్షి గొంతుక ఏప్రిల్ 24(చెన్నూరు)**

ఈ నెల 28న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో చెన్నూరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుగుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపుకు సంభందించిన గోడ ప్రతులను మహేశ్వరి సమాజ్ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు దాదాపు 210 దేశాలలో కొనసాగుతున్నాయని, చెన్నూరు పట్టణ కేంద్రంగా గత కొద్ది రోజుల క్రితం 350మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపు సేవలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందిస్తామని సుగుణాకర్ రెడ్డి అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ గర్మిళ్ల మంచిర్యాల అధ్యక్షుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, వృత్తిరిత్యా జిల్లా కేంద్రంలో ఉంటున్నప్పటికీ స్వగ్రామమైన చెన్నూరుకు ఏదైనా చేయాలనే సదుద్దేశ్యంతో గత కొద్ది రోజులుగా చెన్నూరు పట్టణ కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా 350 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు సైతం నిర్వహించమని, ఈ నెల 28న కూడా పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో మాక్స్ కేర్ మరియు రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును మారుమూల ప్రాంత ప్రజలు కూడా పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందులో భాగంగా ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి సమాజ్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ లాహోటి, సభ్యుడు నారాయణ ముందడా, పట్టణ వైద్యుడు శంకర్ లాల్ లాహోటి, లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు డాక్టర్ లయన్ రాకేష్, కోశాధికారి లయన్ శంకర్ లింగం, జాడి తిరుపతి, వెంకటనర్సయ్య, నిమ్మల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**– లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ నమోదులో మొదటి స్థానంలో నిలవాలి**

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**






**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ నమోదులో జనగామ జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, వంద శాతం ఓటింగ్ జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం నాడు జిల్లాలోని బస్టాండ్ కూడలిలో స్వీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.మొదటగా నెహ్రూ పార్కు నుండి బస్ స్టాండ్ కూడలి వరకు స్వీప్ అధ్వర్యంలో ఓటర్ అగాహనపై ర్యాలీ తో పాటు మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో జనగామ జిల్లా వంద శాతం ఓటింగ్ తో మొదటి స్థానంలో నిలిచేలా జిల్లాలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమనిబంధనల ప్రకారం పండుగ వాతావరణంలో ఓటర్లందరూ తమ ఓటును వేయాలని,పోలింగ్ శాతం పెంపొందించడం కోసం జిల్లాలో అన్ని గ్రామాల్లో ఓటు హక్కుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ముఖ్యంగా18 సంవత్సరాలు నిండిన,కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాలన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని,దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలింగ్ రోజు ఎక్కడికి వెళ్లకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.నిష్పక్షపాత%శీ%గా, స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి,డీఏఓ వినోద్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు,యువత,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పబ్లిక్ మీటింగ్ విజయవంతం చేయాలి

**–మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి**



**గజ్వేల్,మర్కుక్,ఏప్రిల్,24,మనసాక్షి గొంతుక**

సిద్ధిపేట జిల్లాలో గురువారం నిర్వహించనున్న పబ్లిక్ మీటింగ్ కు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా వస్తున్నందున,మర్క్యూక్ మండల కేంద్రము లో గల అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జులకి ప్రత్యేకంగా ఉదయం మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.కార్యకర్తలకు భూత్ ఇంచార్జ్ లకు దిశ నిర్దేశం మరియు పార్టీ అంతర్గత ముఖ్యాంశాల గురించి చర్చా జరుపబడును కాబట్టి తప్పకుండా అందరూ హాజరు కవలసిందిగా కోరారు. గురువారం ఉదయం 10:30 నిమిషాలకు మర్కుక్ మండల కేంద్రానికి రాగలరని మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి తెలియజేశారు.సిద్ధిపేటలో నిర్వహించనున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సభకు ప్రతి కార్యకర్త తరలిరావాలని మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపే లక్ష్యంగా సభను విజయవంతం చేయగలరని కోరారు.

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



**మన సాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:-** నందిగామ మండలం అంతిరేడ్డి గూడ గ్రామం మెక్కొండ చంద్రయ్య కుటుంబానికీ చెందిన మెక్కొండ శ్రీనివాస్ శ్రీలత దంపతుల కూతురు మెక్కొండ మనోజ్ఞ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఎస్సార్ నగర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న మనోజ్ఞ ఇంటర్ మొదటిసంవత్సరం బైపీసీ ఫలితాల్లో 440 మార్కులకు గాను 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది.

# గడపగడపకు బి.ఆర్.ఎస్






**మన సాక్షి గొంతుక/కూకట్పల్లి /ప్రతినిధి విఠల్.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ ఆలయంలో పూజలు నిర్వహించి గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆర్కే పూడి గాంధీ 121 డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ స్థానిక 121 డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు విఠల్ ఎల్లం నాయుడు కశిం యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# మాజీ సీఎం కేసీఆర్ కాన్వాయ్‌లు ఢీ...






## తప్పిన ప్రమాదం

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇవాళ మిర్యాలగూడ నుంచి బస్సు యాత్ర ప్రారంభించారు. ఇప్పటికే తెలంగాణ భవన్ నుంచి మిర్యాలగూడకు బయలుదేరారు. మార్గ మధ్యలో ప్రజలను పలుకరించుకుంటూ వెళ్లారు. అయితే వేములపల్లి వద్దకు చేరుకోగానే కాన్వాయ్ ఒకదానికొకటి ఢీ కొన్నాయి.దీంతో పది వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. స్వల్పంగా వాహనాలు ధ్వంసం అయ్యాయి. కేసీఆర్ కాన్వాయ్ వాహనాల్లో ఉన్న వారికి ముప్పు తప్పింది. మరికొద్ది సేపట్లో మిర్యాలగూడకు చేరుకొని రోడ్డు షోలో పాల్గొననున్నారు మాజీ సీఎం కేసీఆర్. అక్కడి నుంచి బస్సు యాత్రలో సూర్యపేట వరకు కొనసాగనుంది. ఇవాళ రాత్రి సూర్యపేటలోనే ఉండనున్నారు కేసీఆర్.

# రైతులు ఎవరూ అధైర్యపడొద్దు..

- తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే మద్దతు ధరకు విక్రయించుకోవాలి
- ధాన్యం కొనుగోళ్లలో కోతలు విధిస్తే కఠిన చర్యలు
- ధాన్యం కొనుగోళ్లు,తేమ శాతం, విక్రయాలపై రైతులకు అవగాహన కల్పించాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ
- జిల్లాలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ క్షేత్రస్థాయి పర్యటన





**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని,ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ,ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహన్ అన్నారు.బుధవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్,డీపీసీ అధికారులు, డీపీఎంలు,ఏపీఎంలు,సీఈఓలు, రైస్ మిల్లర్లలతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అంతేకాకుండా ఇప్పటివరకు ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,రైతులు ఎలాంటి ఆందోళన చెందరాదని, తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ధాన్యాన్ని మిల్లర్లకు తరలించడమే కాకుండా రైతు ఖాతాలో నగదు జమ అయ్యేంతవరకు అధికారులు బాధ్యత వహించాలన్నారు.జిల్లాలో రా రైస్ మిల్లులు 42,బాయిల్డ్ రైస్ మిల్లులు 18తో మొత్తంగా 60 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు.సీఎంఆర్ లక్ష్యాలను వేగవంతం చేయాలని,ధాన్యంపై ఎవరూ కూడా కోతలు పెట్టకూడదని మిల్లర్లను ఆదేశించారు.మిల్లుల్లో హమాలీలను అధిక సంఖ్యలో నియమించుకొని ధాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయాలని తెలిపారు.అదే విధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక్క నిర్వాహకులు అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా వాతావరణ పరిస్థితులను బట్టి రైతులకు సూచనలు ఇస్తూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు.తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.డీపీసీ అధికారులు టీంల వారీగా ఒక మండలంలోని నాలుగు పీపీసీ కేంద్రాలను సందర్శించి,అక్కడి రైతులకు ధాన్యం కొనుగోళ్ళు,తేమ శాతం,విక్రయాలపై అవగాహన కల్పించాలన్నారు.కొనుగోళ్లు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ......... జిల్లాలో ఐకేపీ ద్వారా 109,ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 86 మొత్తంగా 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,ఇప్పటివరకు 6,049 రైతుల వద్ద 33,696 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని,2029 మంది రైతులకు 24.22 కోట్ల నగదును వారి ఖాతాలలో జమ చేశామని తెలిపారు.అలాగే 4,395 టార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో వానాకాలం సీఎంఆర్ డెలివరీ 47 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు.అనంతరం అన్ని కొనుగోలు కేంద్రాల ఏపీఎం,డీపీఎం, సీఈఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అంతకుముందు జిల్లాలోని పెంబర్తి, లింగాల ఘన్పూర్ మండలంలోని నెల్లుట్ల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి రాష్ట్ర సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ సందర్శించి,ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పెంబర్తి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తదనంతరం రిజిస్టర్ లను తనిఖీ చేసి బుర్రి చంద్రమౌళి అనే రైతుకు తానే స్వయంగా ఫోన్ కాల్ చేసి అమ్మిన ధాన్యానికి డబ్బులు జమ చేయబడ్డాయా,ఏమైనా కోతలు జరిగాయా,కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయ్యా అని అడుగగా, ఆ రైతు స్పందిస్తూ సకాలంలో డబ్బులు పడ్డాయని,కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలియజేశారు.

నెల్లుట్ల ఐకేపీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి,రైతు అడ్రస్సు,సెల్ నెంబరు నమోదు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,రైతులతో మాట్లాడారు.రైతుల విజ్ఞప్తి మేరకు అదనంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఈ.భాస్కర్, రావు,జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి,సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర,వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్,సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి,డీఆర్డీఓ మొగులప్ప,రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్

**హైదరాబాద్, ఏప్రిల్ 24**

యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆ ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తికి లైన్ క్లియర్ చేసింది. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ బుధవారం మినిట్స్‌ను విడుదల చేసింది. గతంలో ఈ ప్లాంట్ నిర్మాణానికి జారీచేసిన పర్యావరణ అనుమతి (ఈసీ)ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) సస్పెండ్ చేసింది. స్వదేశీ బొగ్గుతోపాటు, విదేశీ బొగ్గును ఉపయోగించేందుకు అనుమతులున్న ఈ ప్లాంట్‌ను స్వదేశీ బొగ్గు మాత్రమే వినియోగించేలా నిర్మిస్తుండటమే ఇందుకు కారణం. దీంతో ఈసీ ఉత్తర్వుల్లో పలు సవరణలు చేయడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ సూచించింది. రాష్ట్రంలో స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచాలన్న లక్ష్యంతో గతంలో కేసీఆర్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో 4 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను నిర్మించతలపెట్టిన విషయం తెలిసిందే.

**అక్టోబర్ చివరిలోగా ఉత్పత్తి షురూ**

యాదాద్రి మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌కు లైన్ క్లియర్ కావడంతో త్వరలో ఈ ప్లాంట్‌ను వినియోగంలోకి రానున్నది. తొలుత స్టీమ్ జనరేటర్లు, ఇతర యంత్రాల పనితీరును పరిశీలించి అక్టోబర్ చివరిలోగా ఈ ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి విడతలో రెండు ప్లాంట్ల ద్వారా 1,600 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు టీఎస్ జెన్‌కో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# దక్కని డిపాజిట్ అయినా విజేత



- 1952 సాధారణ ఎన్నికల్లో విచిత్ర ఘటన
- పరవాడ నియోజకవర్గంలో గందరగోళం
- నలుగురు అభ్యర్థుల్లో ఎవరికీ దక్కని మెజారిటీ
- అయినా.. ఒక్క ఓటు తేడాతో గెలుపొందిన అభ్యర్థి
- ఎన్నికల సంఘానికి ఇదో చిక్కుముడి
- చరిత్రలో అదే తొలిసారి.. ఆఖరు సారి కూడా
- అప్పట్లో మొత్తం ఓట్లలో మూడో వంతుగా డిపాజిట్
- డిపాజిట్ శాతాన్ని మార్చేసిన తెలుగోడి ప్రతాపం
- ఈ నిబంధనను ఆరో వంతుగా మార్చిన ఎన్నికల కమిషన్




ఈసారి అతనికి డిపాజిట్ కూడా రాకుండా చేస్తాం.. ఇది ఓ లీడర్ పదే పదే చెబుతున్న మాట.. ఎన్నికల వేళ తరచూ వినబడే పదాల్లో డిపాజిట్ అనేదానికి చాలా ఇంపార్టెన్స్ ఉంది. పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని హేళన చేస్తుంటారు. అసలు డిపాజిట్ అంటే ఏమిటి.. దానికి కొలమానం ఏమైనా ఉందా అనే విషయాలు చాలా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక.. ఓ అభ్యర్థికి నియోజకవర్గంలో పోలైన మొత్తం ఓట్లలో.. ఆరో వంతు ఓట్లు వస్తే ఆయనకు డిపాజిట్ వచ్చినట్లు పరిగణిస్తారు. ఒక వేళ అలా రాకపోతే డిపాజిట్ గల్లంతైనట్లే. కానీ, 1952లో జరిగిన ఎన్నికల్లో మాత్రం చాలా డిఫరెంట్ ఫలితం వచ్చింది. డిపాజిట్ రాకపోయినా ఓ అభ్యర్థి ఎమ్మెల్యేగా నెగ్గారు ఆ వివరాలేంటో చదవి తెలుసుకుందాం..


..అది 1952. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం మద్రాసు నుంచి విడిపోలేదు. మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు జరిగిన ఎన్నికల్లో ఏపీలోని విశాఖపట్నం జిల్లా పరవాడ నియోజకవర్గం నుంచి తొమ్మిది మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. ఆ నియోజకవర్గంలో అప్పుడు కేవలం 60,780 ఓట్లు మాత్రమే ఉండేవి. ఈ ఎన్నికల్లో 25,511 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అయితే.. అప్పటి వరకు ఎన్నికల మీద సరైన అవగాహన లేకపోవడంతో పోలింగ్‌పై జనాలు ఇంట్రెస్ట్ చూపించలేదు. సీపీఐ అభ్యర్థి ముళ్లపూడి వీరభద్రానికి 7,064 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి జగన్నాథరాజుకు 4,347 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఎల్ జీఏ రావుకు 3,109 ఓట్లు, కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థి ఈటి నాగయ్యకు 1,158 ఓట్లు వచ్చాయి. అప్పటి ఎన్నికల నిబంధనల విధానం ప్రకారం.. అభ్యర్థికి డిపాజిట్ దక్కాలంటే పోలైన ఓట్లలో మూడో వంతు ఓట్లు వచ్చి ఉండాలి. అంటే 8,504 ఓట్లు రావాలన్న మాట. కానీ ఎవ్వరికీ అన్ని ఓట్లు రాకపోవడంతో ఏం చేయాలో తెలియక ఎలక్షన్ కమిషన్‌కే ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.

### ఒక్క ఓటు తేడాతో విజేత..

విజేత ఎవరనేది తేల్చేందుకు అధికారులు నిరాకరించారు. ఇక.. ప్రత్యర్థిపై ఒక్క ఓటు అధికంగా వచ్చిన వారే విజేత అని కమ్యూనిస్టులు పట్టుపట్టడంతో ఎన్నికల సంఘం దిగి వచ్చింది. దీంతో ఉన్నతాధికారులు వీరభద్రంను విజేతగా ప్రకటించారు. మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. 1955లో జరిగిన ఎన్నికల్లో డిపాజిట్ విధానాన్ని మార్చేశారు. పోలైన ఓట్లలో ఆరోవంతు మాత్రమే వస్తే చాలని కొత్త నిబంధనను ప్రవేశ పెట్టారు.

# కేసీఆర్ ఇంటర్వ్యూ మాస్టర్ క్లాస్

- ఫామ్ అనేది తాత్కాలికం..
- క్లాస్ అనేది పర్మినెంట్ అని కేటీఆర్ కామెంట్స్
- ఆసక్తికర విషయాలు ట్వీట్‌లో వెల్లడి



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దాదాపు 12 ఏళ్ల తర్వాత ఓ వార్తా చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓ చానెల్ స్టూడియోకు వెళ్లిన ఆయన 4 గంటల సుదీర్ఘ సమయం ఇంటర్వ్యూతో ఇంటరాక్ట్ అయ్యారు. పలు కీలక అంశాలపై తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 నుంచి 14 స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతానని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణలకు అక్కడే సమాధానం చెపుతానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని... తాను మళ్లీ సీఎం అవుతానని అన్నారు. దీనిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ ఇంటర్వ్యూని మాస్టర్స్ క్లాస్‌గా కేటీఆర్ అభివర్ణించారు. కేసీఆర్ చెప్పినట్టు ఫామ్ అనేది తాత్కాలికమని.. క్లాస్ అనేది పర్మినెంట్ అని ట్విట్టర్‌లో రాసుకొచ్చారు.

# ఇది సాహసం కాదు.. ప్రాణాలు పణంగా పెట్టే వికృత క్రీడ

## సీనియర్ ఐపీఎస్ సజ్జనార్ వార్నింగ్



ఇది సాహసం కాదు.. ప్రాణాలు ఫణంగా పెట్టే వికృత క్రీడ అంటూ తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మండుటెండలో ఓ వ్యక్తి బైక్‌పై ఆరుగురిని (ఆయనతో కలిపి ఏడుగురు) ఎక్కించుకుని ప్రయాణిస్తున్నాడు. వారిలో ఐదుగురు చిన్నారులే. బైక్‌పై ముగ్గురు ప్రయాణించడమే నేరమైన వేళ.. ఏకంగా ఏడుగురితో ప్రయాణిస్తూ వార్తల్లోకి ఎక్కాడు. అనుకోని ప్రమాదం సంభవిస్తే వారి పరిసితి ఏంటన్న ప్రశ్న ఊహకే భయంకరంగా ఉందంటూ నెటిజన్లు ఈ ఫొటోపై కామెంట్ చేస్తున్నారు. ఈ క్లిప్‌ను షేర్ చేసిన సజ్జనార్.. మండుటెండలో ఒక్క బైక్‌పై ఇంతమందా? అంటూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ప్రాణాలను పణంగా పెట్టి చేసే ఇలాంటి ప్రమాదకరమైన బైక్ ప్రయాణం ఎంతమాత్రమూ శ్రేయస్కరం కాదని సజ్జనార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. చిన్నారుల విషయంలో కొందరు తల్లిదండ్రులు ఇలా ప్రవర్తించడం బాధాకరమని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు.

# లవ్ బ్రెయిన్

## వైద్య చరిత్రలో సరికొత్త వ్యాధి



- బాధపడుతున్న 18 ఏళ్ల అమ్మాయి.. వ్యాధి లక్షణాలు ఇవే
- బాయ్‌ఫ్రెండ్ పేరు వందసార్లకు పైగా పలవరిస్తున్న షావోయు
- స్పందించకుంటే ఇంట్లోని సామాన్లు విసిరికొడుతూ హంగామా
- వైద్య పరిభాషలోనే పేరులేని వ్యాధిగా గుర్తింపు
- నాక్కూడా ఉందా ఏంటని ఆరా తీస్తున్న నెటిజన్లు

బాల్యంలో తల్లిదండ్రులతో సఖ్యత, ఆరోగ్యకరమైన సంబంధం ఎంత అవసరమో చెప్పే ఘటన ఇది. బాయ్‌ఫ్రెండ్‌పై అవసరానికి మించి ఆధారపడడం, అతడి అవసరాన్ని పెంచేసుకోవడం, అతడు స్పందించకుంటే తీవ్రంగా స్పందించడం వంటి కారణాలు 18 ఏళ్ల చైనా యువతిని వైద్య పరిభాషలోనే లేని సరికొత్త వ్యాధివైపు నడిపించాయి. రోజుకు 100 సార్లకుపైగా బాయ్‌ఫ్రెండ్ పేరును పలవరిస్తూ ఆమె 'లవ్ బ్రెయిన్' అనే సరికొత్త వ్యాధికి గురైంది. నైరుతి చైనాలోని సిచువాన్ ప్రావిన్సుకు చెందిన బాధితురాలి పేరు షావోయు. ప్రియురాలి మానసిక ప్రవర్తన ఆమె ప్రియుడిని దయనీయంగా మార్చిందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' నివేదించింది.

### వర్సిటీలో రిలేషన్‌షిప్

యూనివర్సిటీలో చదువుతుండగా షావోయూ ప్రియుడితో రిలేషన్‌షిప్ పెట్టుకుంది. ఆ తర్వాత ఆమెలో అసాధారణ మార్పు మొదలైనట్టు చెంగ్డులోని ఫోర్త్ పీపుల్స్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రియురాలు తనపై ఎక్కువగా ఆధారపడడం, అన్నివేళల్లో ఆమెకు తన అవసరం పెరిగిపోవడంతో అతడు కూడా తీవ్ర అసౌకర్యానికి గురయ్యాడు.

### పదేపదే మెసేజ్‌లు

బాయ్‌ఫ్రెండ్ కనిపించకుంటే ఆగమాగం అయిపోవడం, ఎక్కడ ఉన్నావో చెప్పాలంటూ ఆగకుండా మెసేజ్‌లు చేయడం, తాను ఎప్పుడు మెసేజ్ చేసినా వెంటనే రిప్లై ఇవ్వాలంటూ బలవంతం చేయడం వంటివి ఆమెలోని మానసిక స్థితికి అద్దం పడుతున్నాయని వైద్యుడు డు నా తెలిపారు. సామాజిక మాధ్యమం 'వియ్‌చాట్' కెమెరా ఆన్‌చేసి పదేపదే మెసేజ్‌లు చేస్తున్న వీడియో క్లిప్ ఒకటి వైరల్ అవుతోంది. అయినప్పటికీ అతడు స్పందించకపోవడం, ఒకే రోజు వందసార్లకుపైగా కాల్ చేసినా సమాధానం ఇవ్వకపోవడంతో ఆమె పరిసితి దిగజారింది. దీంతో ఆమె మానసికంగా కలత చెంది ఇంట్లోని వస్తువులను విసిరికొట్టడం, పగలగొట్టడం చేసేది. దీంతో ప్రియుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే, బాల్కనీ నుంచి దూకుతానని ఆమె బెదిరించింది.

### తల్లిదండ్రులతో సంబంధాలు లేకుంటే

షావోయు బోర్డర్ లైన్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధపడుతున్నట్టు వైద్యులు గుర్తించారు. దీనిని 'లవ్ బ్రెయిన్'గా పేర్కొంటున్నారు. నిజానికి ఇది అధికారిక వైద్య పరిభాష కాదు. ఆందోళన, కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక అనారోగ్యంతో ఇది కలిసి ఉంటుందని వైద్యుడు డు నా తెలిపారు. బాల్యంలో తల్లిదండ్రులతో ఆరోగ్యకరమైన సంబంధం లేని వ్యక్తుల్లో ఇలాంటి తరచుగా సంభవించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. తీవ్ర లక్షణాలతో బాధపడే వారికి వైద్య సాయం అవసరమని పేర్కొన్నారు.

### నాక్కూడా ఉందా ఏంటి?

ఈ కథనానికి 84 వేలమందికిపైగా స్పందించారు. ఆమె తిరిగి మామూలు మనిషి అవుతుందా? అని ఒకరు.. నేను కూడా ఆమెలానే ప్రవర్తిస్తున్నాను, నాక్కూడా 'లవ్ బ్రెయిన్' ఉందా? అని మరొకరు కామెంట్ చేశారు. కాగా, ఈ 'లవ్ బ్రెయిన్' వ్యాధి అనేది 18 ఏళ్ల నుంచి 25 ఏళ్ల మధ్య వయసు వారికి వస్తుందని వైద్యులు చెబుతున్నారు.

# ₹20కే భోజనం

- విజయవాడ రైల్వే స్టేషన్‌లో స్పెషల్ కౌంటర్
- అందుబాటులోకి తెచ్చిన ఐఆర్‌సీటీసీ
- జనరల్ బోగీ నిలిచే చోట ఏర్పాటు
- వేసవి పూర్తయ్యే వరకూ స్పెషల్ కౌంటర్




వేసవి సందర్భంగా ప్రత్యేక రైళ్లతో పాటు విజయవాడ రైల్వే అధికారులు స్పెషల్ భోజనమూ అందిస్తున్నారు.. ప్రయాణికుల కోసం ఎకానమీ మీల్స్ పేరుతో రూ.20 లకే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తెచ్చారు. దీనికోసం రైల్వే స్టేషన్ లో జనరల్ బోగీలు ఆగే చోట ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. రూ.20 లకే ఎకానమీ మీల్స్, రూ.50 లకు స్నాక్ మీల్స్ అందిస్తున్నారు. వేసవిలో ప్రయాణికులకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలని ఐఆర్ సీటీసీతో కలిసి ఈ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. జనరల్ బోగీలలో ప్రయాణించే ప్రయాణికుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వేసవి పూర్తయ్యే వరకూ ఈ స్పెషల్ కౌంటర్ ఉంటుందని వివరించారు. ప్రస్తుతానికి ఈ కౌంటర్లను ప్రయోగాత్మకంగా విజయవాడ, రాజమహేంద్రవరం స్టేషన్లలో ఏర్పాటు చేసినట్లు డీఆర్ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ వివరించారు.

# అమెరికా యూనివర్సిటీల్లో నిరసనలు ఉధృతం



అమెరికాలోని యూనివర్సిటీల్లో కొన్ని వారాలుగా విద్యార్థులు చేపడుతున్న పాలస్తీనా అనుకూల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. సామూహిక అరెస్టులు, తరగతుల బహిష్కరణతో వర్సిటీలు అట్టుడుకుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం వల్ల గాజాలో తలెత్తిన మానవ సంక్షోభ పరిస్థితులపై విద్యార్థులు మండిపడుతున్నారు. వివిధ వర్సిటీల క్యాంపస్ లలోని విద్యార్థులు అధికారులు, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ నిరసనలకు కేంద్ర బిందువుగా మారిన న్యూయార్క్ లోని కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు మరో అడుగు ముందుకేశారు. ఇజ్రాయెల్ సాగిస్తున్న మానవ హననం, చూపుతున్న వివక్షతో లాభపడుతున్న కంపెనీల్లో పెట్టిన పెట్టుబడులను యూనివర్సిటీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ నిరసనలపై ఇజ్రాయెల్ అనుకూల మద్దతుదారులు, ఇతర విద్యార్థులు క్యాంపస్ లలో తమ భద్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని క్యాంపస్ లు యూదు వ్యతిరేక దాడులు, బెదిరింపులు, విద్వేషపూరిత ప్రసంగాలను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపిస్తున్నారు.



# శోభన చిన్ననాటి ఫొటోలు వైరల్

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలోని అగ్ర నటీనటుల చిన్నప్పటి ఫోటోస్ తెగ చక్కర్లు కొట్టాయి. ఇప్పుడు మరో సీనియర్ హీరోయిన్ త్రోబ్యాక్ ఫోటో ఒకటి నెట్టింట వైరలవుతుంది. పైన ఫోటోను చూశారు కదా.. ఆ చిన్నారి మహాలక్ష్మి ఒకప్పుడు దక్షిణాది కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు నాట్యమయూరిగా ఎంతో మంది చిన్నారులకు శాస్త్రీయ నృత్యం నేర్పిస్తుంది. ఒకప్పుడు తమ ఫేవరేట్ హీరోహీరోయిన్ గురించి తెలుసుకోవాలంటే మ్యాగజైన్ మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా పుణ్యమా అని అభిమాన తారలతో ఫ్యాన్స్ నేరుగా ముచ్చటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది స్టార్స్ చిన్ననాటి ఫోటోస్ ఫ్యాన్ పేజీల ద్వారా నెట్టింట వైరలవుతున్నాయి. ఇప్పుడు మరో సీనియర్ హీరోయిన్ త్రోబ్యాక్ ఫోటో ఒకటి నెట్టింట వైరలవుతుంది. పైన ఫోటోను చూశారు కదా.. ఆ చిన్నారి మహాలక్ష్మి ఒకప్పుడు దక్షిణాది కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు నాట్యమయూరిగా ఎంతో మంది చిన్నారులకు శాస్త్రీయ నృత్యం నేర్పిస్తుంది. తను ఎవరంటే సీనియర్ హీరోయిన్ శోభన. ఈ చిత్రాన్ని శోభన ఫ్యాన్ పేజీ 'విటామాటెక్స్'లో షేర్ చేశారు. సినీ ప్రేక్షకుల ఆల్ టైమ్ ఫేవరెట్ స్టార్ శోభన. 80, 90'sలో ఎన్నో సూపర్ హిట్స్ చిత్రాల్లో నటించింది. శోభన వయసు ప్రస్తుతం 54 సంవత్సరాలు. ప్రస్తుతం కళార్పణ అనే సంస్థ ద్వారా ఎంతోమందికి భారతనాట్యంలో శిక్షణ ఇస్తుంది.





# మోడ్రన్ లుక్

వీర సింహారెడ్డి చిత్ర హీరోయిన్ హనీ రోజ్ యువతలో క్రేజీ బ్యూటీగా మారుతోంది. హనీ రోజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో ఫోజులు షేర్ చేసింది. వీర సింహారెడ్డి చిత్ర హీరోయిన్ హనీ రోజ్ యువతలో క్రేజీ బ్యూటీగా మారుతోంది. గోపీచంద్ మలినేని తెరకెక్కించిన ఈ ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీ మంచి విజయం సాధించింది. బాలయ్య కెరీర్ లో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది ఈ చిత్రం. బాలయ్య మరోసారి పవర్ ఫుల్ గా డ్యూయెల్ రోల్ లో మెరిశారు. ఈ చిత్రంలో బాలయ్యకి జోడిగా శృతి హాసన్, హనీ రోజ్ నటించారు. కానీ హనీ రోజ్ కి మాత్రమే మంచి గుర్తింపు దక్కింది. ఈ చిత్రంలో హనీ రోజ్ ప్రాధాన్యత ఉన్న పాత్రలో నటించింది. బాలయ్య మరదలిగా.. తల్లిగా నటనతో మెప్పించింది. ఆమె హాట్ ఫిజిక్ కుర్రాళ్లని కుదురుగా ఉండనీయడం లేదు. రెండు షేడ్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించడం తో పాటు గ్లామర్ పరంగా కూడా తిరుగులేకపోవడంతో అభిమానులు ఆమెకి ఫిదా అవుతున్నారు. హనీ రోజ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో మోడ్రన్ డ్రెస్ వేసుకుని వయ్యారాలు పోగా.. అంతా ఫిదా అయిపోతున్నారు.. తాజాగా న్యూ ఆమె డ్రెస్‌లో ఎంతో అందంగా ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. హనీ రోజ్ ఫోజులపై హార్ట్ సింబల్స్ తో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. హనీ రోజ్ ట్రెడిషనల్ డ్రెస్సుల్లో మెరిసినా, మోడ్రన్ డ్రెస్సుల్లో మెరిసినా ఎంతో అందంగా ఉంటుంది. . హనీ రోజ్ షేర్ చేసిన లేటెస్ట్ ఫోటో ఆమె బెస్ట్ లుక్ అంటూ మరికొందరు కామెంట్స్ పెడుతున్నారు.



# పొట్టి గౌన్‌లో పెద్ద పాప

సీరత్ కపూర్ టాలీవుడ్ కి పరిచయం అవసరం లేని పేరు. 'రన్ రాజా రన్' తో పరిచయమైన అమ్మడు అటుపై కొన్నాళ్ల పాటు వేగంగా సినిమాలు చేసింది. ఇటీవలే రిలీజ్ అయిన 'భామా కలాపం' తో ప్రేక్షకుల్ని పలకరించింది. ఇది నాలుగేళ్ల తర్వాత చేసిన సినిమా. ఓటీటీలో రిలీజ్ అవ్వడంతో పెద్దగా రీచ్ అవ్వలేదు. మరి ప్రస్తుతం సీరత్ అప్ డేట్ ఏంటి? అంటే చేతిలో అవకాశాలైతే లేవు. సీరియస్ గా ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. మధ్యలో బాలీవుడ్ డెబ్యూ జిడ్ తర్వాత రెండేళ్ల క్రితం మరో హిందీ సినిమా చేసింది గానీ పన వ్వలేదు.ఆ రకంగా అమ్మడు రెండు భాషల్లోనూ బిజీగా లేదనే చెప్పాలి. ప్రస్తుతం కొత్త అవకాశాల కోసం సీరియస్ గానే ట్రై చేస్తుంది గానీ ఛాన్సులు రావడం లేదు. కొత్త భామల నుంచి పోటీని ఎదుర్కోవడంలో విఫలమవుతుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్. ఎప్పటిక ప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్ల అటెన్షన్ డ్రా చేస్తుంది. తాజాగా అమ్మడు మరో హాట్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలే తనలో సూపర్ హాట్ సెన్సేషన్ మరోసారి బయటకు తెచ్చింది. క్లీవేజ్ బ్యూటీతో కాక పుట్టించే భంగిమతో నాకెవ్వరు సాటి అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సీరత్ బ్యూటికి యువత ఫిదా అవుతుంది. అమ్మడి అందాన్ని అభిమానులు తనివి తీరా ఆస్వాదిస్తున్నారు.



# బాబోయ్.. ఫరియా

ఫరియా అబ్దుల్లా.. ఈ పేరు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జాతిరత్నాలు. ఈ మూవీతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయ మైంది. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. ఈసినిమాతోనే తెలుగు అడియన్స్ ఆమెను చిట్టు అని ముద్దుగా పిలుచుకుంటారు. జాతిరత్నాలు తర్వాత రావణాసుర, లైక్ షేర్ సబ్ స్క్రైబ్ సినిమాలతో మరిన్ని హిట్స్ ఖాతాలో వేసుకుంది. నటిగానే కాకుండా డాన్సర్ గానూ మెప్పించింది. నటిగానే కాకుండా డాన్సర్ గానూ మెప్పించింది. ఇటీవల వాసివాడి తస్సాదియ్యా పాటకు నాగార్జున, నాగచైతన్యతో కలిసి డాన్స్ అదరగొట్టింది. సినిమాల్లోకి రాకముందు థియేటర్ ఆర్టిస్ట్ గా, మోడల్ గా పనిచేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం అల్లరి నరేష్ జోడిగా ఆ ఒక్కటి అడక్కు సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ సినిమా ఈవెంట్‌లో చిట్టి.. చిట్టి డ్రెస్‌తో వచ్చింది ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి..

# పూజిత బికినీ ట్రీట్

రంగస్థలం చిత్రంలో పూజిత ఆది పినిశెట్టి ప్రేయసి పాత్రలో నటించింది. పెద్దగా ప్రాధాన్యత లేని పాత్ర అయినప్పటికీ కథలో కీలక మలుపుకి కారణం ఆ పాత్రే. అయితే పూజితకి తాను కోరుకున్న గ్లామర్ ఇమేజ్ దక్కడం లేదు. గ్లామర్ హీరోయిన్ గా రాణించాలని పూజిత ప్రయత్నిస్తోంది. రంగస్థలం చిత్రంలో కనిపించింది కొన్ని సన్నివేశాల్లోనే అయినా హోమ్లీ లుక్ తో ఆకట్టుకుంది. ప్రస్తుతం కొన్ని చిత్రాలలో అవకాశాలు అందుకుంటోంది ఈ అమ్మడు. పూర్తి స్థాయిలో హీరోయిన్ రోల్స్ కోసం పూజిత ప్రయత్నిస్తోంది. రీసెంట్ గా హీరోయిన్ గా ఓ చిత్రంలో కూడా నటించింది. సోషల్ మీడియాలో వీలైనంత గ్లామర్ గా కనిపిస్తూ తరచుగా ఫొటోస్ షేర్ చేస్తోంది. అయితే తాజాగా పూజిత నెటిజన్లకి ఊహించని షాక్ ఇచ్చింది. ఏకంగా బికినిలో కనిపించి యువతని ఆకర్షించింది. పూజిత ఒక్కసారిగా బికినీ ట్రీట్ ఇవ్వడంతో ఇంటర్నెట్ ఆమె ఫోటోలు ట్రెండింగ్ గా మారాయి. ప్రస్తుతం సమ్మర్ వెకేషన్ ఎంజాయ్ చేస్తూ పూజిత ఇలా స్విమ్మింగ్ పూల్ లో మెరిసింది. తన ఫ్రెండ్స్ తో కలసి జలకాలాడుతూ కనిపించింది. పూజిత బికినీ ఫొటోస్ పై యువత కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు.

